ఎండ నుంచి రక్షణ కోసం బిడ్డ తలపై చీరకొంగు కప్పి తీసుకెళ్తున్న మహిళ

గొడుగు కింద వ్యాపారం చేస్తున్న మహిళ

శీతలపానీయాలు తాగుతున్న ప్రజలు

భగ్గుమంటున్న ఎండలు

ఎండలు భగ్గుమంటున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్రజలు మధ్యాహ్నం రోడ్లపైకి రావాలంటేనే జంకుతున్నారు. అవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావడానికి ఆసక్తి చూపడం లేదు. అత్యవసర పనుల కోసం బయటకు వచ్చిన ప్పటికీ జాగ్రత్తలు పాటిస్తున్నారు.

– చౌటుప్పల్, మార్చి 1

నిర్మానుష్యంగా 65వ జాతీయ రహదారి

11న ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న చాంద్

రామన్నపేట, మార్చి 1 : ఈ నెల 11న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఉద్యమకారుల మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే చాంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామన్నపేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఉద్యమకారులకు రూ.25 వేల పింఛన్, 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉద్యమకారుల మండలాధ్యక్షుడు నోముల శంకర్, కూనూరు శ్రీనివాస్ గౌడ్, సురివి స్వామి, భిక్షం పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- మండల ప్రత్యేకాధికారి రాజారాం

ఆత్మకూరు(ఎం), మార్చి1 : గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి రాజారాం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు గ్రామాల్లో బావులు, బోర్లను అద్దెకు తీసుకొని ప్రతి రోజూ నీటిని అందివ్వాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ నిరంజన్‌వలి, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చౌటుప్పల్, మార్చి 1 : చౌటుప్పల్‌కు చెందిన మున్ననూర్ హేమంత్ కుమార్‌ది నిరుపేద కుటుంబం. ఇటీవల బైక్‌పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. దాంతో పట్టణ కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘం సభ్యులు ఆయనకు శుక్రవారం రూ.60 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, తడకమళ్ల శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, నీలా సత్యనారాయణ, నాంపల్లి రమేశ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : ట్రాక్టర్ బొల్తాపడిన ఘటనలో మండల కేంద్రానికి చెందిన గట్టు చందు గురువారం మృతి చెందాడు. కాగా, శుక్రవారం బాధిత కుటుంబానికి ఎంపీటీసీ యాస కవిత రూ.5వేలు, గ్రామానికి చెందిన ఏనుగు వెంకటనారాయణరెడ్డి రూ.5వేలు, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేశ్ రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేసి సంతాపం తెలిపారు.

మాదిగ అమరవీరులకు నివాళి

ఆత్మకూరు(ఎం), మార్చి 1 : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ చేపట్టిన ఆందోళనలో అమరులైన మాదిగ అమరవీరులకు శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, టీఎమ్మార్పీఎస్ , ఎమ్మార్పీఎస్‌టీఎస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నల్ల చంద్రస్వామి, కూరెళ్ల రమేశ్, కుమ్మరికుంట్ల గణేశ్, వెంకన్న, పరశురాములు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎంపీపీ నిర్మలావెంకటస్వామి

భువనగిరి కలెక్టరేట్, మార్చి 1 : గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతామని ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వాపురంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు మచ్చ నర్సింహ, మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యుడు రాసాల నర్సింహ, మాజీ ఉప సర్పంచ్ మోత్కుపల్లి యాదగిరి, సత్యనారాయణ, నర్సింహ, మధు, శ్రీశైలం, నరేశ్, బాలయ్య, వెంకటేశం, బాలయ్య పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

భువనగిరి అర్బన్, మార్చి 1 : ఈ నెల 16న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు సూచించారు. శుక్రవారం జాతీయ లోక్ అదాలత్‌పై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9న నిర్వహించాల్సిన లోక్ అదాలత్ మహాశివ రాత్రి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో 16న నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రాజాపేట, మార్చి 1: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రఘునాథపురంలో క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామంలో శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.

గృహజ్యోతి పథకంలో భాగంగా లబ్ధిదారుడికి జీరో విద్యుత్ బిల్లు అందజేశారు. చర్చి 24వ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ బూడిద రేణుకాపెంటయ్య గౌడ్ ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం కల్పించాలి

- డీఆర్డీఓ కృష్ణన్

వలిగొండ : పహిల్వాన్‌పూర్ నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్డీఓ కృష్ణన్

వలిగొండ, మార్చి 1 : ఉపాధి హామీ కూలీలు కనీస వేతనం రూ.272 పొందేలా పని కల్పించాలని డీఆర్డీఓ కృష్ణన్ అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులసోమారం, పహిల్వాన్‌పూర్‌లో ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయ గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు చేసే పనికి కచ్చితమైన కొలతలు ఉండాలని, నర్సరీల్లో పెంచే మొక్కల్లో 90 శాతం బతికేలా నర్సరీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఏపీఓ పరశురాం, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని అనాజిపురం, నందనం గ్రామాల్లో ఉపాధి హామీ పనులను డీఆర్‌డీఓ అడిషనల్ పీడీ సురేశ్ భువనగిరి ఎంపీడీఓ శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలకు నీరు అందుతున్నదా లేదా అని ఆరా తీశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

శారాజీపేట పీహెచ్‌సీ సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి నవీన్‌కుమార్

ఆలేరు రూరల్, మార్చి1 : మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి నవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని శారాజీపేట పీహెచ్‌సీలో సిబ్బంది, ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలో 5 ఏండ్ల వయస్సు లోపు పిల్లలు 3,117 మంది ఉండగా, 22 మొబైల్ టీమ్స్ ద్వారా చుక్కల మందు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సైన్స్ ఉపాధ్యాయులకు సన్మానం

విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి

ఆత్మకూరు(ఎం), మార్చి1 : సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులను జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. అలాగే మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్య పరిచే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరజ్ భాస్కరాచారి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, హెచ్ఎం అరవిందరాయుడు, ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, రాజు, సునీత, హరిత, గోపాల్, వెంకన్న పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహజ్యోతి పథకం

- ఏడీఈ నరేశ్‌కుమార్‌రెడ్డి

రామన్నపేటలో విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లు అందజేస్తున్న ఏడీఈ నరేశ్‌కుమార్‌రెడ్డి

రామన్నపేట, మార్చి 1: అర్హులందరికీ గృహజ్యోతి పథకం వర్తిస్తుందని విద్యుత్ శాఖ ఏడీఈ సీహెచ్ నరేశ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించిన వినియోగదారులకు జీరో బిల్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహజ్యోతి పథకానికి అవసరమైన ధ్రువపత్రాలు ఉండి జీరో బిల్లు రానివారు మండల పరిషత్ కార్యాలయంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ బిల్లుతో ప్రజాపాలన పోర్టల్‌లో వివరాలు నమోదు చేయించుకొని విద్యుత్ శాఖ కార్యాయంలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ జోగుల నర్సింహ, సిబ్బంది ప్రభాకర్, శ్రీనివాస్, యాదగిరి, రవీందర్, బాలకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీబీనగర్‌లో 7,688 మంది లబ్ధిదారులు

బీబీనగర్ : అర్హులైన వారంతా గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏడీఈ కృష్ణయ్య సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు బిల్లును శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 7,688 మంది గృహజ్యోతి పథకానికి ఎంపికయ్యారని, ఇంకా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ మనోహర్‌రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, లైన్‌మెన్ బాలనర్సింహ, జూనియర్ లైన్‌మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



బీబీనగర్ : లబ్ధిదారులకు జీరో కరెంటు బిల్లు అందజేస్తున్న అధికారులు

ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి

- ఎంపీపీ చీర శ్రీశైలం

పెద్దకందుకూరులో వైద్యుడు హరీశ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీశైలం

యాదగిరిగుట్ట, మార్చి 1 : ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఎంపీపీ చీర శ్రీశైలం అన్నారు. మండలంలోని పెద్దకందుకూరులో మాజీ సర్పంచ్ భీమగాని మాధవీరాములు కుమార్తె తేజస్విని జ్ఞాపకార్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మించగా, శుక్రవారం వైద్య సేవలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో ప్రతి శుక్రవారం ప్రభుత్వ వైద్యుడు అందుబాటులో ఉండి పేదలకు సేవలందిస్తారని తెలిపారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ హరీశ్ హాజరై పలువురికి వైద్య పరీక్షలు చేయగా ఆయనకు ఎంపీపీ సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమగాని రాములు, నాయకులు కాలె స్వామి, రాజు, నమిలె నగేశ్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యాత్రకు జిట్టా స్వాగతం

మేడిగడ్డకు వెళ్తున్న నాయకులకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

భువనగిరి అర్బన్, మార్చి 1 : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ఎండగట్టి ప్రజలకు వాస్తవాలను తెలిపేందుకు చలో మేడిగడ్డ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బయల్దేరారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ పరిధి నుంచి వెళ్తున్న నాయకులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి స్వాగతం పలికారు.

ఘనంగా ముల్కలపల్లి పాఠశాల వార్షికోత్సవం

తుర్కపల్లి : వార్షికోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తుర్కపల్లి, మార్చి 1 : మండలంలోని ముల్కలపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు దేవేంద్ర, మాజీ సర్పంచ్ మల్లప్ప, అంబటి చెన్నకిష్టయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు హక్కులపై అవగాహన పెంచుకోవాలి

మహిళల హక్కులను వివరిస్తున్న అంగన్‌వాడీ టీచర్ సుల్తానా

బొమ్మలరామారం, మార్చి1 : మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని అంగన్ వాడీ టీచర్ సుల్తానా అన్నారు. మండలంలోని మైలారంలో శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగవివక్షను రూపుమాపేందుకు అందరూ కృషి చేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా, విద్యాపరంగా ప్రగతి సాధించినప్పుడే హక్కులు సాధించుకునేందుకు వీలువుతుందన్నారు. సూపర్‌వైజర్ నాగమణి, మహిళలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రథమ పరీక్షలు

భువనగిరి అర్బన్, మార్చి 1 : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసిన 30 కేంద్రాల్లో సజావుగా జరిగాయి. ఇంగ్లిష్ పరీక్షకు జనరల్ విభాగంలో 4,878 విద్యార్థులకు గానూ 4,691 మంది హాజరుకాగా 187 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాంగలో 1,504 మందికి 1,319 మంది హాజరుకాగా 185 మంది గైర్హాజరైనట్లు జిల్లా నోడల్ అధికారి రమణి తెలిపారు.

యోగా ధ్యాన సాధన కమిటీ

చౌటుప్పల్, మార్చి1 : మండలంలోని ఎస్.లింగోటంలో యోగా ధ్యాన సాధన సమితి నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యోగా గురువు పాలకూర్ల పాండు ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోగా, గౌరవాధ్యక్షుడిగా చెన్నగోని అంజయ్యగౌడ్, అధ్యక్షుడిగా గంగాపురం గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా జిల్లా భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా బాతరాజు లింగస్వామి, సహాయ కార్యదర్శిగా పల్సం పాపయ్య గౌడ్, సాంస్కృతిక కార్యదర్శిగా పిట్టల శ్రీనివాస్, కోశాధికారిగా రాచకొండ శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా పున్న వసంత, దేవరకొండ శ్రీకాంత్ చారి, గోద గోవర్ధన్, రాచకొండ నర్సింహ ఎన్నికయ్యారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న నరసింహారావు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 1 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని హయత్‌నగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నరసింహారావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాల, బాలికల ప్రభుత్వ పాఠశాల, బాలుర ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థులకు సహస్ర వేదిక్ సమితి సభ్యుల సహకారంతో పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, సహస్ర వేదిక్ సమితి సభ్యులు కల్లెట్ల అరుణ్‌సాగర్, గొల్లూరి శివానందసాగర్, వెంకటేశ్‌గౌడ్, మహేందర్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

రామన్నపేటలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఆర్ అండ్ బీ అధికారులు

రామన్నపేట, మార్చి 1 : మండల కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం ఆర్‌అండ్‌బీ ఈఈ శంకరయ్య పరిశీలించారు. చిట్యాల–భువనగిరి రోడ్డు విస్తరణ, డివైడర్ పనులతో పాటు సుభాశ్ సెంటర్ నుంచి దిగువ భాగానికి ఇరువైపులా నిర్మించనున్న డ్రైనేజీ, కల్వర్టు నిర్మాణాలకు కొలతలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట డీఈ షెహనాజ్, ఏఈ రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో గేదెలు మృతి

భువనగిరి కలెక్టరేట్, మార్చి 1 : మండలంలోని ఎర్రంబెల్లికి చెందిన సామలేటి సైదులుకు చెందిన మూడు గేదెలు మృతి చెందాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే తన గేదెలను వ్యవసాయ క్షేత్రంలోని కొట్టంలో కట్టేశాడు. గురువారం సాయంత్రం గౌస్‌నగర్‌కు చెందిన అంతటి శ్రీరాములు దగ్గర దాణా తీసుకొచ్చి శుక్రవారం గేదెలకు దాణా పెట్టగా తిన్న కొద్ది సేపటికే అవి కిందపడి కొట్టుకున్నాయి. విషయాన్ని స్థానిక పశు వైద్యుడికి తెలియజేయగా.. ఆయన వచ్చేలోపే మూడు గేదెలు మృత్యువాత పడ్డాయి. దాణాను భువనగిరిలోని ఎస్ఎస్ఆర్ ఫీడ్ దుకాణంలో తీసుకొచ్చినట్లు శ్రీరాములు తెలిపాడు. రైతు సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

ఏండ్లు గడస్తున్నా తెరుచుకోని పైలాన్ పార్కు

చౌటుప్పల్‌లో మూసి ఉన్న పైలాన్ పార్కు

చౌటుప్పల్, మార్చి 1 : అంగట్లో అన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్న చందంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్కు పరిస్థితి మారింది. ఏండ్లు గడస్తున్నా ఈ పార్కు తెరుచుకోవడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకానికి చిహ్నంగా రూ.2 కోట్ల ఖర్చుతో ఈ పార్కును నిర్మించింది. 2015 ఆగస్టు 8న అప్పటి సీఎం కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభమైంది. ఏడాదిపాటు పట్టణ ప్రజలు ఈ పార్కులో సేదతీరారు. సాయంత్రం పిల్లలతో పార్కు కిక్కిరిసేది. స్థానికులు ఉదయం వాకింగ్ చేసేవారు. అలాంటి పార్కులో మార్పుల పేరిట మూసివేశారు. రెండేండ్ల క్రితం పట్టణ ప్రగతిలో భాగంగా రూ.40 లక్షలతో ఈ పార్కును సుందరీకరించారు. పనులు పూర్తయ్యి ఏండ్లు గడస్తున్నా పార్కు తెర్చుకోవడం లేదు. వేసవి దృష్ట్యా కాలక్షేపం కోసం ఈ పార్కును తెరువాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పార్కు తెరిచే విషయమై మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజును సంప్రదించగా.. త్వరలోనే పార్కును తెరుస్తామని తెలిపారు.